క్లుప్తంగా

మౌలిక వసతుల కల్పనకు కృషి
కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్



మాట్లాడుతున్న మెట్టు కుమార్ యాదవ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్ పరిధిలో ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం శాంతినగర్ కాలనీలో అంతర్గత డ్రైనేజీ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని పేర్కొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి యోగా



మాట్లాడుతున్న గణపతిరావు

న్యాల్‌కల్(జహీరాబాద్): సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఉపకరిస్తుందని న్యాల్‌కల్ పీహెచ్‌సీ వైద్యుడు గణపతిరావు పేర్కొన్నారు. శుక్రవారం కేజీబీవీలో పదోతరగతి విద్యార్థులకు ఆయుర్వేదం, యోగాపై అవగాహన కల్పించారు. అనంతరం బ్రాహ్మి, రాగి లడ్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలడు. కాబట్టి ప్రతీ ఒక్కరూ యోగా చేయడం నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మార్తా, ఉపాధ్యాయులు మాధవి తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: మునిగేపల్లి క్రాస్‌రోడ్డులో బెహర్బెబా క్రిస్టియన్ మినిస్ట్రీస్‌ను శుక్రవారం ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సందర్శించారు. వార్షికోత్సవానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. మునిగేపల్లి సర్పంచ్ నవాబ్‌పటేల్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్ చౌహాన్, రవీందర్‌నాయక్, మినిస్ట్రీస్ సభ్యులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం



మాట్లాడుతున్న ప్రకాశ్ రాథోడ్

నారాయణఖేడ్: రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రకాశ్ రాథోడ్ విమర్శించారు. నారాయణఖేడ్‌లో శుక్రవారం డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ, లక్షల రూపాయలతో కోచింగ్‌లు తీసుకుని పరీక్షలు రాశారు. పేపర్ లీకేజీ ఉదంతం నిరుద్యోగులను ఇబ్బందుల్లో నెట్టిందన్నారు. ఈ విషయంలో తక్షణమే సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, ఉపాధ్యక్షుడు సురేష్ రాథోడ్, జిల్లా, డివిజన్ నాయకులు నగేష్, అభి, శ్రీనివాస్ రాథోడ్, మోహన్‌లాల్, వంశీ, తారాసింగ్, చిన్నా, వాసు, రాజు, చిరంజీవి పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ



విద్యార్థినికి పుస్తకాలు బహూకరిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

మనూరు (నారాయణఖేడ్): పోటీ పరీక్షల నిమిత్తం పేదరికం అడ్డుకాకుడదని భావించి కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం నాగల్‌గిద్దకు చెందిన రేణుకకు పుస్తకాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదని భావించి రేణుకకు ఎస్ఐ పరీక్ష ప్రిపరేషన్‌కు కావలసిన పుస్తకాలను ఇతర సామగ్రిని ఆయన అందజేశారు. నాగల్‌గిద్దలో పేద విద్యార్థినులకు ఆయన సహకారంతో కొనసాగుతున్న రాత్రి ట్యూషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొట్టి ప్రవీణ్ కుమార్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



హోమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: పటాన్‌చెరు మండలం చిట్కుల్‌లో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. ఆలయానికి సంబంధించిన ఎకరా భూమిలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని ఆయన ప్రకటించారు. వేణుగోపాల స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, నగేష్, ఎంపీటీసీ మంజుల శ్రీశైలం, మాధవి నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయాల వార్షికోత్సవాల్లో ఎమ్మెల్యే

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని హెచ్ఎంటీ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, వందనాపురి కాలనీలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భగవంతుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఆగ్రహం



కంకోల్‌లో పశువైద్యాధికారి సంతోష్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ శైలజా శివశంకర్

మునిపల్లి(అందోల్): ఆయా శాఖల అధికారుల తీరుపై సర్పంచ్‌లు రమేశ్, విశ్వనాథం, అంజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపీపీ శైలజా, జడ్పీటీసీ మీనాక్షి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీఓ అంజలి దేవి నిర్వహించారు. కంకోల్‌లో పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించాలని కంకోల్, లింగంపల్లి, మగ్దుంపల్లి, మేశసంగ్యం పశుపెంపకం దారులు ఎన్ని సార్లు ఫోన్ చేసినా పట్టించుకోలేదని సర్పంచ్ విశ్వనాథం, ఎంపీపీ శైలజా మండల వ్యవసాయాధికారి సంతోష్‌పై అసహనం వ్యక్తం చేశారు. పశువుల దవాఖానా లేకపోవడంతో పశువులకు చికిత్సలు నిర్వహించడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని పశువైద్యాధికారి సంతోష్ సభదృష్టికి తెచ్చారు. మునిపల్లిలో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాటిని మరమ్మతు చేయాలని సర్పంచ్ రమేశ్, పెద్దగోపులారం ఎంపీటీసీ పాండు విద్యుత్ అధికారులను కోరారు. మక్తక్యాసారం, కల్లపల్లి బేల్లూర్‌లకు ప్రతి రోజు బస్సు సర్వీసు నడపాలని సర్పంచ్ మల్లేశం ఆర్టీసీ కంట్రోలర్ ప్రకాశ్ దృష్టికి తీసుకొచ్చారు. రైతు బంధు రాలేదని ఇబ్బందులు పడొద్దని వ్యవసాయాధికారి శివకుమార్ పేర్కొన్నారు.

పంటల పరిశీలన



జొన్న పంటను పరిశీలించిన ఏఈఓ శంకర్

రాయికోడ్(అందోల్): అకాల వర్షంతో పాడైన పంటలను వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శంకర్, యాదయ్య, స్వాతి తదితరులు శుక్రవారం పరిశీలించారు. శాపూర్, మహబత్‌పూర్, మహమ్మదాపూర్, రాయికోడ్ తదితర గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న శనగ, జొన్న, కుసుమ తదితర పంటలను పరిశీలించారు. ఈ విషయంలో రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలువురు రైతులు సాగు చేసిన జొన్న పంట మొక్కలు నేలవాలాయని యథావిధిగా పంట మొక్కలు ఎదిగేందుకు తీసుకునే జాగ్రత్తలపై అధికారులు పలు సూచనలిచ్చారు. పంట 50 శాతం కంటే ఎక్కువగా పాడైతేనే నష్టం వాటిల్లినట్లుగా నమోదు చేస్తున్నామన్నారు. మండలంలో పంట నష్టం ఏమి వాటిల్లలేదని అధికారులు పేర్కొన్నారు.

అధిక ఎరువులతో వరికి అగ్గి తెగులు

మండల వ్యవసాయశాఖ అధికారి విజయరత్న



రోళ్లపాడ్‌లో వరి పంట తెగులును పరిశీలిస్తున్న ఏఓ విజయరత్న

జోగిపేట(అందోల్): అధిక నత్రజని ఎరువులను వినియోగించడంతో అగ్గి తెగులు వస్తున్నాయని మండల వ్యవసాయశాఖ అధికారి విజయరత్న తెలిపారు. శుక్రవారం రోళ్లపాడ్ గ్రామంలో వరి పంట పరిశీలించారు. ఫిబ్రవరిలో గాలిలో అధిక తేమ ఉండటం, రాత్రి ఉష్ణోగ్రతలో తగ్గుదల, మంచు కురవటంతో చాలా చోట్ల వరి పైరు సక్రమంగా ఎదగటం లేదన్నారు. అగ్గితెగులు నివారణకు పొలంలో గట్ల వెంబడి గడ్డిజాతి కలుపు మొక్కలు (తుంగ, గరిక) వంటివి లేకుండా చేయాలన్నారు. ప్రస్తుతం చిరుపొట్ట దశలో ఉన్న వరి పైర్లలో అగ్గి తెగులు గమనించినట్లయితే ఆఖరి దఫా నత్రజని ఎరువును కొన్ని రోజులు ఆపాలన్నారు. మొక్కలలో రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి పొటాష్ ఎరువును మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఎకరానికి 10కిలోలు ఆఖరి దఫాగా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి బి. అనిత, రోళ్లపహాడ్ వీఆర్ఏ ఆంజనేయులు, లక్ష్మణ్, గొల్ల వీరేశం తదితర రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి



పాఠశాల గేటు ఎదుట నిరీక్షిస్తున్న విద్యార్థులు

వట్‌పల్లి(అందోల్): సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. పోతులబోగుడా మోడల్ పాఠశాలలో ఉదయం 8.10 గంటల వరకూ పాఠశాల తాళం తెరచుకోలేదు. దీంతో విద్యార్థులు తాళం తీసేవరకు గేటు వద్దనే నిరీక్షించాల్సి వచ్చింది. ఉపాధ్యాయులు తమకు నచ్చిన సమయానికి పాఠశాలకు వస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయమై ఎంఈఓ బి.క్రిష్ణను వివరణ కోరగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. విధుల పట్ల ఆలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఆస్పత్రిలో ఉచిత భోజనం అభినందనీయం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఆస్పత్రిలో ఉచితంగా భోజనం అందించడం అభినందనీయమని శ్రీ జ్యోతిర్వాస్య విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి అన్నారు. సంగారెడ్డిలోని శ్రీ సాహితీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము ఆధ్వర్యంలో రోగులకు ఉచిత భోజన సౌకర్యాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు.

◆ భక్తిశ్రద్ధలతో లలితాంబిక దేవి పూజ

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణంలోని మార్వాడీ గల్లీలో లలితాంబిక దేవి చక్రపీఠ పూజ ఉత్సవాలు దేవి ఉపాసకులు శ్రీ పంతులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అలంకరణ, హారతి, చక్రపీఠ పూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహాప్రసాద వితరణ చేశారు.

◆ మల్లికార్జున స్వామి కల్యాణం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): నందికంది గ్రామంలో శుక్రవారం కేతమ్మ మల్లికార్జున స్వామి కల్యాణం కనుల పండుగగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి కల్యాణంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు అధికసంఖ్యలో మల్లన్న స్వామికి బోనాలు సమర్పించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కుమారుడు చింతా సాయినాథ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడిల రాంరెడ్డి, మండల అధ్యక్షుడు సిద్ధన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, సర్పంచులు కుందేన రాజు, కుమార్, నాయకులు చింటు గౌడ్, సుధాకర్, దాస్, రాజు పాల్గొన్నారు.

◆ బ్యాటరీ వాహనం మంజూరు చేయిస్తానని హామీ

నారాయణఖేడ్: బ్యాటరీ వాహనం మంజూరు చేయిస్తానని దివ్యాంగుడు యాదగిరికి మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ హామీ ఇచ్చారు. ఖేడ్ పట్టణానికి చెందిన దివ్యాంగుడైన యాదగిరి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ శుక్రవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఖేడ్‌కు చెందిన వృద్ధురాలు గొల్లరచన కొన్నినెలలుగా తనకు ఆసరా పింఛన్ రావడంలేదని రుబీనా నజీబ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పోస్టాఫీస్ అధికారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడి ఆమె సమస్య పరిష్కరించారు.

◆ 29 నుంచి స్వచ్ఛత ర్యాలీలు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ఈ నెల 29 నుంచి స్వచ్ఛత యాత్ర ర్యాలీలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పాల్గొన్నాలని ఆయన పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందిస్తున్న దృశ్యం

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలం, చీక్ మద్దూర్ గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరవ్వడంతో శుక్రవారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. సికిందళాపూర్ కవితకు రూ.60వేలు, వడ్ల వీరమణికి రూ.30వేలు, సికిందళపూర్ సాలయ్యకు రూ.32వేలు, మరువెల్లి అనసూయకు రూ.16వేలు చెక్కులను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశం, ఆత్మ డైరెక్టర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన అవినీతిమయం
ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లాల్‌సింగ్ ఆర్య



మాట్లాడుతున్న లాల్‌సింగ్ ఆర్య

కొండాపూర్(సంగారెడ్డి): రాష్ట్రంలో కేసీఆర్ పాలన అవినీతిమయంగా మారిందని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లాల్‌సింగ్ ఆర్య వ్యాఖ్యానించారు. బీదర్‌లో జరిగే సమావేశానికి వెళ్తూ సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని ఓ హోటల్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాంలో అడ్డంగా దొరికిపోయిందన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి శంభునత్, ఎస్సీ మోర్చా కార్యదర్శి కుమార్, జిల్లా అధ్యక్షుడు అశ్వంత్, రాష్ట్ర నాయకులు జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మంత్ రెడ్డి, జిల్లా నాయకులు శివరాజ్ పాటిల్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఉర్సులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో ఉర్సు ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, బూరుగడ్డ నగేష్, పరమేష్ యాదవ్ పాల్గొన్నారు.

స్త్రీనిధిలో వట్‌పల్లి సమాఖ్య బెస్ట్

సంగారెడ్డి టౌన్: స్త్రీనిధి నందు 2022–23 సంవత్సరానికి గాను (ఎన్‌పిఏ) బకాయిలు లేకుండా నూరుశాతం రికవరీ సాధించినందుకు వట్‌పల్లి సమాఖ్య సిబ్బందిని డీఆర్‌డీఓ శ్రీనివాసరావు సర్టిఫికేట్, షీల్డును శుక్రవారం కలెక్టరేట్‌లో అందజేశారు. అనంతరం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, సమాఖ్య ఓబీలు పాల్గొన్నారు.



ఝరాసంగం(జహీరాబాద్): నేలకొరిగిన జొన్న

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వీరాజ్



ఏడీకి వినతి పత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మంజీర రైతు సమాఖ్య కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వర్షాలకు ఉల్లి, జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, మామిడి, బొప్పాయి పంటలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. వెంటనే పంట నష్ట పరిహారాన్ని అధికారులు అంచనా వేసి ఎకరాకు రూ.20వేల పరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగిశెట్టి, జలీల్, శేఖర్, విజయ్ పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి

కొండాపూర్(సంగారెడ్డి): అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పలు మండలాల్లో ఉల్లి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. మునిపల్లి, కోహీర్, ఝరాసంఘం, మొగుడంపల్లి, జహీరాబాద్, న్యాల్‌కల్‌లో పంట పూర్తిగా నేలకొరిగిందన్నారు. వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి పంట నష్ట పరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, బి.యాదవ రెడ్డి పాల్గొన్నారు.

కోహీర్(జహీరాబాద్): వడగండ్లవానతో రైతులకు అపార నష్టం వాటిల్లిందని జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి ఆయన శుక్రవారం మండలంలోని కొత్తూర్(కె), బడంపేట గ్రామాలను సందర్శించారు. జహీరాబాద్ డివిజన్‌లో జొన్న, మొక్కజొన్న, మామిడి, బొప్పాయి తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఆయనతో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునీత, సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి, మండల వ్యవసాయాధికారి నవీన్‌కుమార్, ఉద్యానవన శాఖ అధికారి పండరి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

మునిపల్లి(అందోల్): కంకోల్, మేశసంగ్యం గ్రామంలో సుమారు 35 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కీర్తి తెలిపారు. వ్యవసాయ అధికారి శివకుమార్‌తో కలిసి ఆయా గ్రామా ల్లో పర్యటించారు. మండలంలోని మేశసంగ్యం, కంకోల్‌లో వడగళ్ల వర్షంతో మామిడి, గోధుమ, జొన్న, నిమ్మకాయ, బొప్పాయి, జామ, టమాటా పంటల ను పరిశీలించారు. వర్షం కారణంగా సుమారు ఐదు లక్షల వరకు పంటలు పాడయ్యాయని, ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

ఝరాసంగం(జహీరాబాద్): అకాల వర్షంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఝరాసంగం, మేదపల్లి, బోరేగావ్, బర్దిపూర్, కుప్పనగర్ తదితర గ్రామాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. మొక్కజొన్న పంట నేలకొరిగింది.

పార్క్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



వినతి పత్రం ఇస్తున్న సురేశ్ తదితరులు

జహీరాబాద్ టౌన్: పార్క్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సురేశ్ మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డిని కోరారు. శుక్రవారం ఆయన కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ పట్టణంలోని వసంత్ విహార్ కాలనీలో పార్క్ కోసం 650 గజాల స్థలాన్ని కేటాయించారన్నారు. అధికారులు పార్కును అభివృద్ధి చేయకుండా వదిలేయడంతో పక్కనే ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పార్కు స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. వెంటనే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని విలువైన స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కమిషనర్‌ను ఆయన కోరారు.

ఏవీయన్ విజయంపై సంబురాలు



సంబరాలు చేసుకుంటున్న తపస్ నాయకులు

జహీరాబాద్ టౌన్: తపస్ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీయన్ విజయం సాధించడంతో ఆ సంఘం నాయకులు శుక్రవారం జహీరాబాద్‌లో సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద తపస్ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ప్రధాన చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో బస్వరాజ్, గోపాల్, దశరథ్, పెంటే నాయక్, లక్ష్మి కృష్ణ, అన్నపూర్ణ, స్వరూప, హనుమంతు, మొగులయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో..

నారాయణఖేడ్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి విజయం సాధించడంతో నారాయణఖేడ్‌లో బీజేపీ నాయకులు, తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్‌చౌక్‌లో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్, సాయిరాం, ప్రవీణ్, తపస్ జిల్లా అధ్యక్షుడు సునార్ రమేష్, పాల్గొన్నారు.

'కంటి వెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైద్యురాలు

న్యాల్‌కల్(జహీరాబాద్): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని న్యాల్‌కల్ పీహెచ్‌సీ వైద్యురాలు స్వేతప్రియ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అత్నూర్‌లో కంటి వెలుగు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని వారికి ఈ శిబిరం ఓ వరం లాంటిదన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మీ గ్రామాలకు వచ్చి కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు, కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. అనంతరం రోగులకు అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శివాజీ పాటిల్, బీఆర్ఎస్ నాయకులు రఫీయోద్దీన్, రాజు పటేల్, నీలయ్యగౌడ్, వైద్య సిబ్బంది మార్తా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జాతర ఉత్సవాలు

ఝరాసంగం(జహీరాబాద్): రేణుక ఎల్లమ్మ జాతర ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జహీరాబాద్ డీఎస్పీ రఘు, సీఐ వెంకటేశ్ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం వారిని నిర్వాహకులుశాలువాకప్పి సన్మానించారు.



డీఎస్పీని సన్మానిస్తున్న నిర్వాహకులు